
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
గురువారం 11 సెప్టెంబరు 2025



సున్నా వడ్డీ కలేనా?



స్వయం సహాయక సంఘాల ద్వారా ఉపాధి పొందే మహిళలపై రుణాల వడ్డీ భారం తప్పడం లేదు. రాయితీతో తమపై భారం తగ్గుతుందని ఆశించిన వారికి.. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా వడ్డీ మోత తప్పడం లేదు. ఎన్నికల హామీ మేరకు.. ప్రభుత్వం కొలువు దీరి 15 నెలలైనా.. ఇంత వరకు 'సున్నా వడ్డీ' ఊసే లేదు. బడ్జెట్ కేటా యింపుతో హడా వుడి చేసినా.. ఆచరణ శూన్యం కనిపిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం సున్నా వడ్డీపై పెల్లి మొగ్గలు వేసి.. చివరి విడత వడ్డీ డబ్బులు చెల్లించలేదు.

- డ్వాక్రా సంఘాలకు తప్పని భారం
- పరిమితి తగ్గించిన గత ప్రభుత్వం
- 'ఆసరా'లోనూ మహిళలకు టోకరా..!
- కూటమి ప్రభుత్వంలో ఊసేలేని రాయితీ హామీ అమలు..



నరసరావుపేట, సెప్టెంబరు10(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 74,640 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటిలో ఏడు లక్షల మంది మహిళలు ఉన్నారు. బాపట్ల జిల్లాలో భాగమైన చీరాల డివిజన్‌ను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య ఎనిమిది లక్షలకు పెరుగుతుంది. వీరు ఏటా స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.3 వేల కోట్ల మేర రుణాలు తీసుకుంటుంటారు. ఆయా కేటగిరీలను బట్టి 9 నుంచి 13.5 శాతం వరకూ వీరు బ్యాంకులకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఏటా మూడు జిల్లాల్లో వీరిపై దాదాపు రూ.125 కోట్ల మేర వడ్డీ భారం పడుతోంది.

ఎన్నికల హామీ అమలుకు నోచుకునేనా?

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం సహాయక సంఘాల మహిళలపై వడ్డీ భారం తగ్గిస్తామని కూటమి పార్టీలు ఎన్నికల హామీ ఇచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వం సున్నా వడ్డీ పరిమితిని రూ.3 లక్షలకే పరిమితం చేసి మోసం చేసిందని, తాము రూ.10 లక్షలకు పెంచుతామని అట్టహాసంగా ప్రకటించాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు పూర్తయింది. కానీ, మహిళలకు ఇచ్చిన సున్నా వడ్డీ హామీ మాత్రం అమలుకు నోచుకోలేదు.

● 'ఆసరా'లోనూ టోకరా..

2019 ఏప్రిల్ 11 నాటికంటే ముందు చెల్లించిన రుణాలకు కూడా వడ్డీని రీయింబర్సు చేస్తామ ని అప్పట్లో వైసీపీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక 'ఆసరా' పేరుతో నాలుగు విడతలుగా ఆ వడ్డీని తిరిగి (మిగతా 7వ పేజీలో)

గతంలో వంచించిన వైసీపీ ప్రభుత్వం..

వైఎస్సార్ సున్నా వడ్డీ పేరుతో గత వైసీపీ ప్రభుత్వం మహిళలకు వడ్డీ రాయితీ ఇస్తానని చెప్పింది. ఆచరణలో మహిళలను ఘోరంగా వంచించింది. 2014-19 మధ్య కాలంలో గ్రూపు రుణం రూ.5 లక్షల వరకూ వడ్డీ రాయితీ ఇవ్వగా, వైసీపీ సర్కార్ 'వైఎస్సార్ సున్నా వడ్డీ' పేరుతో దాన్ని రూ.3 లక్షలకు పరిమితం చేసింది. దానికి కూడా అనేక షరతులు పెట్టింది. దీంతో అన్ని డ్వాక్రా సంఘాలు అంతకు ముందు ప్రభుత్వంలో కంటే అదనంగా వడ్డీ చెల్లించాల్సి వచ్చింది. రూ.5 లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్న చాలా సంఘాలు సున్నా వడ్డీకి దూరం కావాల్సి వచ్చింది. ఫలితంగా మూడు జిల్లాల మహిళలపై రూ.110 కోట్ల వడ్డీ భారం పడింది.

జిల్లాకు చేరని స్మార్ట్ రేషన్ కార్డులు

ముద్రణలో జాప్యం

మండలాల వారీగా కార్డులను పంపిణీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అయితే ముద్రణాలయం నుంచి ఇంకా జిల్లాకు కార్డులు చేరలేదు. బుధవారం వరకు ఏ ఒక్క మండలానికీ కార్డులు అందలేదు. ముద్రణలో జాప్యం వల్లే కార్డులు సరఫరా కాలేదని చెబుతున్నారు.



ఈ నెల 15 నుంచి పంపిణీ డౌటే !

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం విడతల వారీగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోంది. ఈ నెల 15 నుంచి జిల్లాలో కార్డులు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. జిల్లాకు కార్డులు ఇంకా చేరలేదని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రకటించిన తేదీ నుంచి కార్డుల పంపిణీ అనుమానంగానే ఉంది. జిల్లాలో 6,22,791 రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా 5,288 కార్డులు, కుటుంబ విభజన చేయడంతో 8,196 కార్డులు పెరగనున్నాయి. వీటితో కార్డుల సంఖ్య 6,36,275కు పెరగనుంది. గతంలో ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనుంది.

నంబర్లు కేటాయింపు..

జిల్లాలో కొత్త కార్డుల కోసం 7,766 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిని పరిశీలించిన అధికారులు 2,478 దరఖాస్తులను అనర్హతగా గుర్తించి తిరస్కరించారు. 5,288 కుటుంబాలకు కొత్త కార్డులు మంజూరయ్యాయి. వీరికి ఇప్పటికే రైస్ కార్డు నంబర్లు జారీ చేశారు. డీలర్ల వద్ద ఈపాస్ మిషన్లలో ఈ నంబర్లను జత చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే డీలర్లు కొత్త కార్డుదారులకు రేషన్ పంపిణీ చేస్తారు. కార్డుల్లో మార్పులు చేర్పులు కోసం 58,183 దరఖాస్తులు దాఖలయ్యాయి. వివాహం అయిన వారు ఎన్నో ఏళ్లుగా కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం విభజన కార్డులు జారీ చేయకపోవడంతో ఆ కుటుంబాలు వివిధ పథకాలను కోల్పోయి నష్టపోయాయి. వివాహం అనంతరం కుటుంబ విభజన కోసం 8,196 దరఖాస్తులు దాఖలు అయ్యాయి. వీటిని కూడా పరిష్కరించి కుటుంబాలను విభజించి, కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. ఈ కొత్త కార్డుల కోసం కొంత కాలం వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

రైతులకు అందుబాటులో యూరియా
● జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు
స్నేహితుల చేతిలో యువకుడి హత్య
మధ్యాహ్న భోజన బియ్యంపై అప్రమత్తంగా ఉండాలి
7

జిల్లాకు 780 టన్నుల యూరియా!

● ఈ వారంలో మరో రెండు వేల టన్నులు ● ఎరువుల షాపుల్లో జేడీ జగ్గారావు తనిఖీలు



నకరికల్లు: ఎరువుల షాపుల్లో తనిఖీలు చేస్తున్న జేడీ జగ్గారావు

నరసరావుపేట, నకరికల్లు సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు మరో 780 టన్నుల యూరియా దిగుమతి అవుతోందని వ్యవసాయ శాఖ జేడీ ఎం.జగ్గారావు తెలిపారు. యూరియా దోపిడీ అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వెలువడిన వార్తకు జేడీ స్పందించారు. నకరికల్లు మండలంలోని ఎరువుల దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎరువులు కొనుగోలు చేస్తే బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు. యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రానున్న వారం రోజుల్లో మరో రెండు వేల టన్నుల యూరియా జిల్లాకు సరఫరా కానుందని చెప్పారు. ప్రస్తుతం 3,550 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని వివరించారు. రైతులు పంటకు విడదల వారీగా యూరియా వినియోగిస్తారని ఈ మేరకే కొనుగోలు చేసి వ్యవసాయ శాఖకు సహకరించాలని జగ్గారావు కోరారు.

లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒదిగి ఎదగాలి

● కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారి సత్కార సభలో ఎస్పీ

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చదువుపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒదిగి ఎదగాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల పోలీస్‌శాఖ పరీక్షల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన 17 మంది కానిస్టేబుళ్లకు బుధవారం ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎస్పీ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను అర్ధాంతరంగా చాలిస్తున్నారన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో విద్యార్థులకు ఎస్పీ కార్యాలయంలో ఒకరోజు శారీరక, మానసిక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ హవల్దార్ షంషేర్‌సింగ్ మాట్లాడుతూ వీరి ఎంపిక ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ పీ శ్రీనివాససాయి, ఎం అనిల్‌కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ బీఎస్ రామకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్స్‌గా ఎంపికైన అభ్యర్థులతో ఎస్పీ శ్రీనివాసరావు



● నాయుడమ్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ఆర్థికవేత్త నాగరాజు, శాస్త్రవేత్త స్వర్ణ వికాంత్

గ్రామీణ ఆర్థిక వికాసంతోనే.. సుసంపన్న భారత్
ఇందుకు విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తున్నాం
భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు
7

సాగునీరు వృథా

ఎస్కేప్ ఛానల్ షట్టర్ల నుంచి లీకులు

● మరమ్మతులను పట్టించుకోని అధికారులు



షట్టర్ల నుంచి వృథాగా పోతున్న నీరు

మాచర్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ కుడి కాల్వ పదో కి.మీ. వద్ద సూరమ్మ చెరువు అనుసంధానంగా ఉన్న ఎస్కేప్ ఛానల్ మూడు షట్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. వేసవిలో షట్టర్ల మరమ్మతులకు ఇరిగేషన్ శాఖాధికారులు ముందుకు రాలేదు. దీంతో వర్షాకాలం ప్రారంభమై ఖరీఫ్ కోసం కుడి కాల్వకు విడుదలవుతున్న సాగునీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేయకుండా టిప్పర్లతో షట్టర్లకు అడ్డంగా బండరాళ్లను పెట్టి లీకులను అరికట్టేందుకు తాత్కాలికంగా ఏర్పా ట్లు చేశారు. అయినా షట్టర్ల నుంచి లీకేజీలతో నీరు దిగువకు పోతుంది. కుడి కాల్వ పరిధిలో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు పూర్తిస్థాయిలో చేరడంలేదు. సంవత్సరం గడిచినా షట్టర్లు మరమ్మతులు చేయకుండా గాలికి వదిలేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి విడుదలపై తెలంగాణ అధికారులు పక్కాగా లెక్కలు తీస్తున్నా ఏపీ అధికారులు నీటి వృథాను అరికట్టడంపై జాప్యం చేస్తున్నారు.

కోటప్పకొండలో రౌడీమూకలు

● రాత్రిళ్లు కత్తులతో బెదిరించి భక్తుల దోపిడీ ● కారులో వెళ్తున్న దంపతులపై దాడి, వివాహితపై అసభ్య ప్రవర్తన ● పేకాట శిబిరాలు, కోడిపందేలు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న కోటప్పకొండ పరిసరాల్లో రౌడీమూకలు చెలరేగిపోతున్నాయి. కోటప్పకొండ పరిసర ప్రాంతాలతో పాటు నరసరావుపేట పట్టణ శివార్లలో అసాంఘిక శక్తులు సాయంత్రం వేళలో మద్యం మత్తులో దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. మంగళవారం రాత్రి ఉప్పలపాడు వద్ద ఆటోను ఆపి అందులోని ప్రయాణికుడ్ని కత్తితో బెదిరించి వెండి, బంగారు వస్తువులతో పాటు రెండు సెల్‌ఫోన్లు దోచుకున్నారు. సోమవారం రాత్రి గురవాయ పాలెం వద్ద మద్యం మత్తులోని నలుగురు వ్యక్తులు ఆ మార్గంలో వెళ్తున్న కారును అడ్డగించి గోనెపూడికి వెళ్తున్న వారిపై దాడి చేశారు. కారులోని వివాహితతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆ మహిళ కేకలతో గ్రామస్థులు, వాహన చోదకులు రావడంతో అగంతుకులు పారిపోయారు. కోటప్పకొండ, గిరిప్రదక్షిణ మార్గాల్లో నిర్మానుష్య ప్రాంతాలకు వచ్చే విద్యార్థులను బెదిరించి బంగారం, సెల్‌ఫోన్లు, నగదు దోచుకుంటున్నారు. ఇటీవల అద్దంకి నుంచి వచ్చిన ఓ ప్రేమ జంటపై దాడి చేశారు. వీటితో పాటు కోటప్పకొండ కేంద్రంగా పగలే కోడి పందేలు, పేకాట శిబిరాలను యథేచ్ఛగా నిర్వహి స్తు న్నారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా నరసరావుపేట రూరల్ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

పరిశీలన ప్రహసనం

- కొలిక్కిరాని డీఎస్సీ సర్టిఫికెట్ల సమస్యలు
- కత్తి మీద సాములా ఈడబ్ల్యూఎస్ అర్హత గుర్తింపు
- దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల్లో రోజుకో కొత్త సమస్య

గుంటూరు(విద్య), సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లలో వాస్తవమెంత.. దివ్యాంగుల ధ్రువీకరణలో అర్హత ఉందా.. వివాహమైనా భర్తల ప్రస్తావన లేకుండా తల్లిదండ్రుల ఆశ్రయంలో ఉన్నట్లు కొందరు దరఖాస్తులో చూపడం.. ఇలా అనేక సమస్యలతో మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఇంకా కొలిక్కిరాలేదు. ఒక సమస్య పరిష్కారం అయితే మరో సమస్య ఉత్పన్నం కావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధానంగా దివ్యాంగుల సర్టిఫికెట్ల విషయంలో నెలకొన్న సమస్యలను అధికారులు క్రమంగా పరిష్కరించుకుంటూ వస్తుండగా ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) అభ్యర్థుల విషయంలో కొన్ని సమస్యలు వచ్చాయి. దీంతో అధికారులు వీటిపై దృష్టి సారించి పూర్తిస్థాయిలో విచారించిన తర్వాతనే ఈడబ్ల్యూఎస్‌కు అర్హత నిర్ధారిస్తున్నారు. మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమై ఇప్పటికే 10 రోజులు గడిచింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో దాదాపు 1600 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించారు. వందమందికి పైగా అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన వివిధ దశల్లో ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సర్టిఫికెట్లలో అర్హతలకు సంబంధించి అనేక సమస్యలను అధికారులు గుర్తించారు. ఆయా సర్టిఫికెట్ల పరిశీలనలో సమస్యలు కొలిక్కి రాకపోవడంతో అధికారులు నిత్యం ఈ పనిలో తల మునకలవుతున్నారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ అధికారులకు కత్తిమీదసాములా మారింది. దాదాపు 23కి పైగా బృందాలు సర్టిఫికెట్ల పరిశీలనలో నిమగ్నమయ్యారు. ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా రాష్ట్రస్థాయిలో సమస్యలు వస్తాయని అత్యంత ఖచ్చితత్వంతో పరిశీలన చేస్తున్నారు. ఈ నెల 17 లోగా పరిశీలన ప్రక్రియను ముగించాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

ఈడబ్ల్యూఎస్ అర్హతపై అనుమానాలు..

మెగా డీఎస్సీలో కొంతమంది మహిళా అభ్యర్థులు భర్తలు ఉద్యోగం చేస్తున్నా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పెట్టినట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఇటువంటివారు కనీసం పదిమందికిపైగా ఉన్నట్లు సమాచారం. మహిళలకు వివాహం కాకుండా ఉన్నప్పుడే తల్లిదండ్రులకు సంబంధించిన ఈడబ్ల్యూఎస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఇద్దరు మహిళల భర్తల్లో ఒకరు కానిస్టేబుల్ కాగా, మరొకరు సచివాలయ ఉద్యోగి. వారి భర్తల వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపే కావడంతో ఈడబ్ల్యూఎస్ కేటగిరీ కింద సదరు మహిళలని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. మరికొంత మహిళలు తమ భర్తలు వ్యాపారాలు చేస్తూ ఐటీ రిటర్న్స్ దాఖలు చేసినా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లతో డీఎస్సీకి అర్హత సాధించారు. అయితే వారి భర్తలు ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే వీరు (మిగతా 7వ పేజీలో)



డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనలో పాల్గొన్న అభ్యర్థులు

బాపట్లకు నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

- ఉపముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం
- సూర్యలంక రోడ్డులోని నగరవనం ముస్తాబు
- తీర ప్రాంత రక్షణకు గ్రీన్‌వాల్ ఏర్పాటుకు ప్రణాళికలు
- అమరులైన 23 మంది అటవీ అధికారుల కుటుంబీకులతో భేటీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగేశన, జనసేన నేతలు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

జాతీయ అటవీ అమరవీరుల దినం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం బాపట్లలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉపముఖ్యమంత్రి హోదాలో పవన్‌కల్యాణ్ తొలిసారి బాపట్లకు రానుండడంతో అధికారులు ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేస్తున్నారు. పవన్ రాక కోసం జనసేన శ్రేణులు కూడా పెద్దసంఖ్యలో ఎదురు చూస్తున్నారు. పవన్‌కల్యాణ్ కోసం సూర్యలంక తీరాన్ని ముస్తాబు చేశారు. సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఉదయం 9:15కు పవన్ చేరుకోనున్నారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో సూర్యలంకతీరం చప్టా సమీపంలో రాజమండ్రి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన తాటి మొక్కలు నాటి గ్రీన్‌వాల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తీరప్రాంత భద్రతకు రక్షణ కవచంగా ఉండేలా గ్రీన్‌వాల్ ఏర్పాటు ఆవశ్యకతపై ఆయా విభాగాల అధికారులతో చర్చించనున్నారు. నగరవనంలో అటవీ అమరవీరుల దినోత్సవంలో పాల్గొంటారు. సూర్యలంక రోడ్డులోని నగరవనంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల స్థూపాన్ని డిప్యూటీ సీఎం ఆవిష్కరించనున్నారు. అటవీ సంపదను కాపాడే క్రమంలో విధి నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా అమరులైన 23 మంది కుటుంబాలతో పవన్‌కల్యాణ్ ఆత్మీయంగా సమావేశం కానున్నారు. వారికి ఆర్థిక సాయం కూడా అందించనున్నారు. డ్వామా, అటవీ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను డిప్యూటీ సీఎం తిలకించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ పరిశీలించారు. ఆయన వెంట కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జనసేన నాయకులు ఉన్నారు. పవన్ పర్యటనకు సంబంధించిన కాన్వాయ్ ట్రయల్‌రన్ కూడా బుధవారం సాయంత్రం జరిగింది. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బంది సంయమనంతో వ్యవహరిస్తూ సమర్థంగా విధులు నిర్వహించాలని ఎస్పీ తుషార్‌డూడి ఆదేశించారు. ఎస్పీ నిర్వహించిన సమావేశంలో డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండీ మొయిన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది త్యాగాలు గుర్తుచేసుకునేందుకు..

ప్రతి ఏడాది సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినాన్ని నిర్వహిస్తారు. ఖేజ్రీ చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ తెగవారు చేసిన చారిత్రాత్మక త్యాగానికి చిహ్నంగా సెప్టెంబరు 11కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అటవీ సిబ్బంది త్యాగాలను గుర్తు చేసుకుని వారికి డిప్యూటీ సీఎం పవన్ నివాళులు అర్పించనున్నారు.



పవన్‌కల్యాణ్ పర్యటన సందర్భంగా హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణతేజ, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడి, ఎమ్మెల్యే వేగేశన

అమ్మాయిలు..అదే జోరు

సూపర్-4లో కొరియాపై భారత్ గెలుపు

ఆసియా కప్ హాకీ



హాంగ్జౌ (చైనా): మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత హాకీ జట్టు జోరు కొనసాగుతోంది. టోర్నీలో ఒక్క ఓటమి కూడా కూడా లేకుండా గ్రూప్ దశను టాపర్‌గా ముగించిన మన అమ్మాయిల బృందం.. సూపర్-4లోనూ అంతేదీటుగా విజృంభిస్తోంది. బుధవారం జరిగిన సూపర్-4 తొలి పోరులో భారత్ 4-2తో కొరియాను చిత్తు చేసింది. భారత జట్టులో వైష్ణవి (2వ), సంగీతా కుమారి (33వ), లాల్‌రెమ్సియామి (40వ), రుతుజ (59వ) తలో గోల్ సాధించారు. కొరియా తరపున యుజిన్ కిమ్ (33వ, 53వ) రెండు గోల్స్ చేసింది. భారత్ తమ రెండో మ్యాచ్‌ను గురువారం చైనాతో ఆడనుంది. నాలుగు జట్లు తలపడే సూపర్-4లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్ చేరతాయి.

అన్‌సీడెడ్ చేతిలో..

● సింధు పరాజయం

● ప్రణయ్, సేన్ ముందంజ

● హాంకాంగ్ ఓపెన్



హాంకాంగ్: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు హాంకాంగ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ఈ భారత స్టార్ అనూహ్యంగా ఆదిలోనే అన్‌సీడెడ్ చేతిలో పరాజయం పాలై నిరాశపరచింది. డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫరైన్ 15-21, 21-16, 21-19తో సింధుకు షాకిచ్చి ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 22-20, 16-21, 21-15తో తైపీ ఆటగాడు వాంగ్ జూ వీపై, ప్రణయ్ 21-17, 21-14తో చైనా షట్లర్ లూ గువాంగ జూపై, ఆయుష్ శెట్టి 15-21, 21-19, 21-13తో సూ లి యాంగ్ (తైపీ)పై, కిరణ్ జార్జ్ 21-16, 21-11తో జియా హెంగ్ జాసన్ తె (సింగపూర్)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. మహిళల డబుల్స్‌లో రీతుపర్ణ పండా/శ్వేతపర్ణ పండా జోడీ 21-17, 21-9తో స్థానిక జంట వానెస్సా పాంగ్/సమ్ యూ వాంగ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది. సింగిల్స్‌లో రక్షిత రామరాజు, అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా/ధ్రువ్ కపిల, రుత్వికా శివాని/రోహన్ కపూర్ ద్వయం జోడీలు ప్రత్యర్థుల చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.

బిష్ణోయ్‌కు 6, అర్ష్‌దీప్‌నకు 10

దుబాయ్: టీమిండియా బౌలర్లు రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో చెరోస్థానం మెరుగుపర్చుకుని ముందంజ వేశారు. వీరు వరుసగా 6, 10వ ర్యాంకుల్లో నిలిచారు. వరుణ్ చక్రవర్తి 4వ ర్యాంక్‌ను నిలబెట్టుకొని భారత్ తరఫున టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ నెంబర్‌వన్ ర్యాంక్‌ను పదిలం చేసుకున్నాడు.

27 బంతుల్లోనే..

భారత్ సునాయాస విజయం

యూఏఈ 57 ఆలౌట్

కుల్దీప్‌కు 4, దూబేకి 3 వికెట్లు



ఆసియా కప్‌లో నేడు

బంగ్లాదేశ్ x హాంకాంగ్

రాత్రి 8 నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..

దుబాయ్: డిఫెండింగ్ చాంప్‌గా బరిలోకి దిగిన టీమిండియా.. ఆసియా కప్‌లో ఘనంగా బోణీ చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కుల్దీప్ యాదవ్ (4/7), శివం దూబే (3/4) తిప్పేయడంతో.. గ్రూప్-ఎలో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో యూఏఈని చిత్తు చేసింది. 79 బంతుల్లోనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన టీమిండియా.. కేవలం 27 బంతుల్లోనే లక్ష్యాన్ని ఊదేసింది. దీంతో మొత్తం 106 బంతుల్లోనే మ్యాచ్ ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. అలీషాన్ షరాఫు (22), మహ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. శివం దూబే మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో భారత్ 4.3 ఓవర్లలో 60/1 స్కోరు చేసి గెలిచింది. అభిషేక్ శర్మ (30), శుభ్‌మన్ గిల్ (20 నాటౌట్) రాణించారు. జునైద్ ఒక వికెట్ దక్కించుకొన్నాడు.

అలవోకగా..: స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్లు అభిషేక్, గిల్ ప్రత్యర్థి బౌలింగ్‌ను ఉతికి ఆరేశారు. తొలి బంతినే సిక్స్‌కు తరలించిన శర్మ.. రెండో బంతికి బౌండ్రీ సాధించాడు. రెండో ఓవర్‌లో రోహిద్ బౌలింగ్‌లో గిల్ 4,6తో 15 పరుగులు రాబట్టడంతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. మరో రెండు సిక్సులు, ఫోర్ కొట్టిన అభిషేన్‌ను జునైద్ క్యాచవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. విజయానికి 10 పరుగులు కావల్సి ఉండగా.. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ (7 నాటౌట్) ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. మరోవైపు బౌండ్రీతో మ్యాచ్‌ను ఫినిష్ చేసిన గిల్.. మరో 93 బంతులు మిగిలుండగానే జట్టుకు ఘన విజయం అందించాడు.

పెవిలియన్‌కు క్యూ..: పవర్‌ప్లేలో పర్వాలేదనిపించినా.. కుల్దీప్ స్పిన్ ఉచ్చులో చిక్కుకొన్న యూఏఈ బ్యాటింగ్ పేకమేడలా కూలింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈకి ఓపెనర్ అలీషాన్ మెరుగైన ఆరంభాన్నే ఇచ్చాడు. పాండ్యా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో రెండు బౌండ్రీలు బాదాడు. బుమ్రా బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన షరాఫు.. అక్షర్ వేసిన మూడో ఓవర్‌లో సిక్స్‌తో బ్యాట్ ఝుళిపించాడు. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో బుమ్రా యార్కర్‌కు అలీషాన్ పెవిలియన్ చేరాడు. దీంతో తొలి వికెట్‌కు 26 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. వన్‌డౌన్ బ్యాటర్ జొహైబ్ (2)ను వరుణ్ క్యాచవుట్ చేశాడు. కానీ, ఆరో ఓవర్‌లో బుమ్రా బౌలింగ్‌లో వసీం మూడు బౌండ్రీలతో 12 పరుగులు రాబట్టడంతో.. పవర్‌ప్లేను యూఏఈ 41/2తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో కుల్దీప్ మాయాజాలంతో ఒక్కసారిగా కుదేలైంది. 8వ ఓవర్‌లో రాహుల్ చోప్రా (3), వసీంతోపాటు హర్షిత్ కౌశిక్ (2)ను కుల్దీప్ అవుట్ చేయడంతో.. యూఏఈ 50/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆసిఫ్ ఖాన్ (2), ధ్రువ్ (1), జునైద్ సిద్దిఖీ (0)ను దూబే పెవిలియన్ చేర్చాడు. హైదర్ అలీ (1)ను క్యాచవుట్ చేసిన కుల్దీప్.. యూఏఈ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

స్కోరుబోర్డు

యూఏఈ: అలిషన్ షరాఫు (బి) బుమ్రా 22, మహ్మద్ వసీమ్ (ఎల్బీ) కుల్దీప్ 19, జొహైబ్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 2, రాహుల్ చోప్రా (సి) గిల్ (బి) కుల్దీప్ 3, ఆసిఫ్ (సి) శాంసన్ (బి) దూబే 2, హర్షిత్ (బి) కుల్దీప్ 2, ధ్రువ్ పరాషర్ (ఎల్బీ) దూబే 1, సిమ్రన్‌జీత్ (ఎల్బీ) అక్షర్ 1, హైదర్ (సి) శాంసన్ (బి) కుల్దీప్ 1, సిద్దిఖీ (సి) సూర్య (బి) దూబే 0, మహ్మద్ రోహిద్ (నాటౌట్) 2, **ఎక్స్‌ట్రాలు: 2; మొత్తం: 13.1 ఓవర్లలో 57 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-26, 2-29, 3-47, 4-48, 5-50, 6-51, 7-52, 8-54, 9-55, 10-57; **బౌలింగ్:** హార్దిక్ 1-0-10-0, బుమ్రా 3-0-19-1, అక్షర్ 3-0-13-1, వరుణ్ చక్రవర్తి 2-0-4-1, కుల్దీప్ 2.1-0-7-4, శివమ్ దూబే 2-0-4-3.

భారత్: అభిషేక్ (సి) హైదర్ (బి) సిద్దిఖీ 30, గిల్ (నాటౌట్) 20, సూర్యకుమార్ (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు: 3, మొత్తం: 4.3 ఓవర్లలో 60/1; వికెట్ పతనం:** 1-48; **బౌలింగ్:** హైదర్ 1-0-10-0, రోహిద్ 1-0-15-0, పరాషర్ 1-0-13-0, సిద్దిఖీ 1-0-16-1, సిమ్రన్‌జీత్ సింగ్ 0.3-0-6-0.

1

4.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. టీ20ల్లో తన వేగవంతమైన ఛేదనను నమోదు చేసింది. గతంలో స్కాట్లాండ్‌పై 6.3 ఓవర్లలోనే ఛేదించిన రికార్డును టీమిండియా ఈ మ్యాచ్‌లో తిరగరాసింది.

టైటాన్స్ హ్యాట్రిక్

ముంబాపై గెలుపు ● ప్రొ కబడ్డీ



విశాఖపట్నం స్పోర్ట్స్ (ఆంధ్రజ్యోతి): ప్రొ కబడ్డీ లీగ్ విశాఖపట్నం అంచెను తెలుగు టైటాన్స్ హ్యాట్రిక్ విజయంతో ముగించింది. బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 45-37 స్కోరుతో యు ముంబాను చిత్తుచేసింది. టైటాన్స్ రైడర్లు, డిఫెండర్లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తొలి భాగంలో టైటాన్స్‌ను ముంబా ఆటగాళ్లు నిలువరించలేకపోయారు. దీంతో ప్రథమార్ధం 27-11తో ముగిసింది. ద్వితీయార్ధంలో తెలుగు టైటాన్స్ ఆటగాళ్లు అదే జోరు కొనసాగించి మరోసారి యు ముంబాను ఆలౌట్ చేసి సురక్షితమైన ఆధిక్యాన్ని సాధించారు. టైటాన్స్ ధాటికి ఒత్తిడికి గురైన ముంబా వరుస లైనౌట్‌లతో పాయింట్లు సమర్పించుకుంది. చివరి నిమిషాలలో అనూహ్యంగా పుంజుకున్న ముంబా ఆటగాళ్లు టైటాన్స్‌ను ఆలౌట్ చేసినా ఫలితం లేకపోయింది. టైటాన్స్‌లో రైడర్ భరత్ 13 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించగా, యు ముంబాలో సందీప్‌కుమార్, అమి మహ్మద్ జఫర్ దనేష్ చెరో ఏడు పాయింట్లు రాబట్టారు. మరో మ్యాచ్‌లో పుణెరి పల్టన్ 43-32తో యూపీ యోధాస్‌ను ఓడించింది.

నిఖత్‌కు నిరాశ

క్వార్టర్స్‌లో ఓటమి

సెమీఫైనల్‌కు నూపుర్, జాస్మిన్

భారత్‌కు రెండు పతకాలు ఖరారు

ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్





లివర్‌పూల్ (ఇంగ్లండ్): తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మూడో టైటిల్ మిస్సయింది. డబుల్ డిఫెండింగ్ చాంపియన్ నిఖత్ పోరాటం ఈసారి క్వార్టర్‌ఫైనల్‌కే పరిమితమైంది. గతసారి (2023) 50 కిలోలు, అంతకుముందు (2022) 52 కిలోల విభాగాలలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ ఈసారి 51 కిలోల బరిలో దిగింది. అయితే బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జరీన్ 0-5తో రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (తుర్కియే) చేతిలో చిత్తయింది. దాంతో టోర్నీ నుంచి నిఖత్ రిక్తహస్తాలతో వెనుదిరిగింది. అయితే, నిఖత్ నిరాశపరిచినా.. హరియాణా బాక్సర్లు నూపుర్ షెరాన్, జాస్మిన్ లంబోరియా తమ విభాగాల్లో సత్తా చాటి భారత్‌కు రెండు పతకాలు ఖాయం చేశారు. మహిళల 80+ కేజీల విభాగంలో నూపుర్, 57 కిలోల కేటగిరిలో జాస్మిన్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దిగ్గజ బాక్సర్ హవా సింగ్ మనుమరాలైన 26 ఏళ్ల నూపుర్ క్వార్టర్‌ఫైనల్లో 4-1తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ఒల్టినోయ్ సొతింబేవను చిత్తు చేసింది. మరో క్వార్టర్స్ బౌట్‌లో జాస్మిన్ 5-0తో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ ఖుమోరాబోను మమజొనొవాటపై గెలిచింది. సెమీఫైనల్స్‌లో ఓడినా వీళ్లకు కాంస్య పతకాలు దక్కుతాయి. ఇక..పురుషుల కేటగిరీలో జాదుమని సింగ్ (48 కి), అభినాష్ జమ్వాల్ (65 కి) క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టి పతకానికి ఒక్క విజయం దూరంలో నిలిచారు. కాగా, మరో భారత బాక్సర్ జుగ్నూ అహ్లావత్ (85 కి) తొలి రౌండ్ పరాజయంతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు.

భారత్-పాక్ మ్యాచ్‌కు తగ్గిన డిమాండ్!

పూర్తిగా అమ్ముడుపోని టికెట్లు

దుబాయ్: చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అంటే టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోతాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ రెండు జట్లు తొలిసారిగా తలపడనుండడంతో.. డిమాండ్ భారీగా ఉంటుందని అంచనా వేశారు. కానీ, ఆసియాకప్‌లో ఆదివారం జరిగే ఇండో-పాక్ మ్యాచ్ టికెట్లు ఇంకా అందుబాటులో ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. హైవోల్టేజ్ మ్యాచ్‌కు డిమాండ్ తగ్గడానికి అధిక ధరలే కారణమని తెలుస్తోంది. రెండు సీట్లకు రూ. 10,000 అన్నింటికంటే తక్కువ. వీఐపీ రాయల్ బాక్స్‌లో జతకు రూ. 2,30,700, స్కైబాక్స్ టికెట్ రూ. 1,67,851గా నిర్ణయించారు. ప్లాటినం రూ. 75,658, గ్రాండ్ లాంజ్ రూ. 41,153 లాంటి మధ్య శ్రేణి టికెట్లు కూడా సగటు ప్రేక్షకుడికి అందుబాటులో లేవు.

తుపాకీ గురిపెట్టి..క్రికెటర్ల దోపిడీ

బార్బడోస్‌లో ఘటన

బార్బడోస్: కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ కిట్స్, నెవిస్ పాట్రియాట్స్ జట్టు ఆటగాళ్లు దోపిడీకి గురయ్యారు. ఆ క్రికెటర్లు, సీపీఎల్ అధికారి ఒకరు ఓ ప్రయివేట్ ఈవెంట్‌ను ముగించుకొని మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో హోటల్‌కు వెళుతూ మార్గమధ్యంలో ఆహారంకోసం ఒకచోట ఆగారు. ఆ సమయంలో కొందరు దొంగలు.. క్రికెటర్లు, ఆ అధికారిని తుపాకీతో బెదిరించి నగలు, ఇతర విలువైన వస్తువులు దోచుకొన్నారు. ఈక్రమంలో క్రికెటర్లు దొంగలను ప్రతిఘటించగా వారి మధ్య పెనుగులాట జరిగింది. పెనుగులాటలో దొంగలు ఓ తుపాకీని అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ ఘటనలో క్రికెటర్లు సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలి నుంచి పోలీసులు ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

మస్క్‌ను వెనక్కి నెట్టిన ల్యారీ ఎల్లిసన్

ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానానికి



న్యూయార్క్: అమెరికన్ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్ సహ-వ్యవస్థాపకుడు ల్యారీ ఎల్లిసన్ ప్రపంచ ధనవంతుల జాబితాలో టెస్లా సారథి ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి ఎగబాకారు. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ లిస్ట్ ప్రకారం.. 81 ఏళ్ల ఎల్లిసన్ వ్యక్తిగత సంపద బుధవారం ఏకంగా 10,100 కోట్ల డాలర్లు (సుమారు రూ.8.89 లక్షల కోట్లు) పెరిగి మొత్తం రూ.39,570 కోట్ల డాలర్లకు (రూ.34.82 లక్షల కోట్లు) చేరుకుంది. ఒరాకిల్ షేరు ఒక్కరోజే ఏకంగా 41 శాతం పెరగడం ఇందుకు దోహదపడింది. 1992 తర్వాత ఒక్క రోజులో కంపెనీ షేరు ఇంత భారీగా పెరగడం ఇదే ప్రథమం. దాంతో ఒరాకిల్ మార్కెట్ విలువ 29,900 కోట్ల డాలర్ల మేర పెరిగి లక్ష కోట్ల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం సంస్థలో ఎల్లిసన్ 41 శాతం వాటా కలిగి ఉన్నారు. ఒరాకిల్ త్రైమాసిక పనితీరు మార్కెట్ అంచనాలను మించడంతోపాటు క్లౌడ్ వ్యాపారం భవిష్యత్‌పై అత్యంత ఆశావహ అంచనాలను విడుదల చేయడం కంపెనీ షేర్లు భారీగా ర్యాలీ తీశాయి. కాగా, ప్రపంచ కుబేరుల జాబితాలో 300 రోజులుగా అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చిన మస్క్ రెండో స్థానానికి జారుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 38,500 కోట్ల డాలర్లకు (రూ.33.88 లక్షల కోట్లు) పరిమితమైంది.

మూడో రోజూ లాభాల్లో సెన్సెక్స్

ముంబై: స్టాక్ మార్కెట్‌లో అప్‌ట్రెండ్ బుధవారం నాడు కూడా కొనసాగింది. సెన్సెక్స్ *323.83* పాయింట్ల లాభంతో *81,425.15* వద్ద ముగియగా నిఫ్టీ *104.5* పాయింట్ల లాభంతో *24,973.10* వద్ద ముగిసింది. సెన్సెక్స్ లాభాలతో ముగియడం వరుసగా ఇది మూడో రోజు కాగా నిఫ్టీకి ఆరో రోజు. భారత-అమెరికా వాణిజ్య చర్చలు త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే రావచ్చునన్న ఆశలు, జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఆర్థిక సంవత్సరం రెండో అర్ధ భాగంలో కంపెనీల ఆదాయాలు బాగా పుంజుకుంటాయన్నఅంచనాలు, ఎఫ్‌పీఐల కొనుగోళ్లు కూడా ఇందుకు తోడయ్యాయి.

● బుధవారం ప్రారంభమైన అర్బన్ కంపెనీ ఐపీఓకు మదుపరులు బ్రహ్మరథం పట్టారు. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన కొద్ది సేపటికే ఇష్యూ మొత్తం సబ్‌స్క్రైబ్ అయింది. తొలి రోజు ముగిసే సరికి *3.13* రెట్లు సబ్‌స్క్రైబ్ అయినట్టు సమాచారం.

ఎంఎఫ్ లావాదేవీల్లో ఎన్ఎస్ఈ రికార్డు: మ్యూచువల్ ఫండ్ లావాదేవీల్లో 'ఎన్ఎస్ఈ ఎంఎఫ్ ఇన్వెస్ట్ ప్లాట్‌ఫాం' రికార్డు సృష్టించింది. బుధవారం ఈ వేదికపై రికార్డు స్థాయిలో *15* లక్షలకుపైగా లావాదేవీలు నమోదైనట్టు ఎన్ఎస్ఈ తెలిపింది. సభ్యులు, డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం, మద్దతుతోనే ఇది సాధ్యమైందని ఎన్ఎస్ఈ పేర్కొంది.

బిజినెస్

రూ.35 తగ్గనున్న సిమెంట్ ధర

ఇండియా రేటింగ్స్

న్యూఢిల్లీ: జీఎస్‌టీ సంస్కరణలతో సిమెంట్ ధరలు దిగి రానున్నాయి. ఈ తగ్గింపు 50 కిలోల బస్తాపై రూ.30 నుంచి రూ.35 వరకు ఉంటుందని ఇండియా రేటింగ్స్ అంచనా. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ మార్కెట్‌లో బస్తా సిమెంట్ ధర కంపెనీని బట్టి రూ.330 నుంచి రూ.370 వరకు పలుకుతోంది. జీఎస్‌టీ ప్రయోజనాలను ఈ నెల 23 నుంచి వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలు భావిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే రిటైల్ మార్కెట్‌లోనూ బస్తా సిమెంట్ ధర రూ.30 నుంచి రూ.35 వరకు తగ్గుతుందని అంచనా.

ఎస్ఎస్ఎల్‌వీ తయారీ కోసం 3 కంపెనీలతో హెచ్ఏఎల్ ఒప్పందం

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్): 500 కిలోల కన్నా తక్కువ బరువు గల ఉపగ్రహాల ప్రయోగానికి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ (ఎస్ఎస్ఎల్‌వీ) తయారీ కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్), ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో), న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) మధ్య సాంకేతిత బదిలీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా హెచ్ఏఎల్ ఎస్ఎస్ఎల్‌వీ రాకెట్లను సొంతంగా అభివృద్ధి చేయడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యత కూడా స్వీకరిస్తుంది. ఇందుకోసం వచ్చే రెండేళ్లపాటు హెచ్ఏఎల్‌కు ఇస్రో అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు రాకెట్ల అభివృద్ధికి సాంకేతిక మద్దతునివ్వనుంది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



11వ తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	550
వరంగల్	537	గోదావరి	545
చిత్తూరు	563	విశాఖపట్నం	555
		దజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	118	విజయవాడ	137
వరంగల్	118	గుంటూరు	127
కరీంనగర్	118	ఒంగోలు	127
మహబూబ్‌నగర్	118	చిత్తూరు	111
కర్నూలు	118	నెల్లూరు	116
విశాఖపట్నం	141	అనంతపురం	116
గోదావరి	137		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,10,510 ▲	1,01,300 ▲	1,40,000 ▲
విజయవాడ	1,13,000 ▲	1,07,000 ▲	1,28,270 ▲
విశాఖపట్నం	1,12,990 ▲	1,01,300 ▲	1,40,000 ▲
రాజమండ్రి	1,10,510 ▲	1,01,300 ▲	1,27,900 ▼
ప్రొద్దుటూరు	1,13,700 ▲	1,04,600 ▲	1,28,000 ▼
ముంబై	1,09,640 ▲	1,00,430 ▲	1,24,590 ▼

కృత్రిమ మేధతో ప్రపంచ జీడీపీకి అదనంగా రూ.1,382 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) 21వ శతాబ్దిని నిర్వచించే టెక్నాలజీగా మారిందని, 2030 నాటికి ప్రపంచ జీడీపీకి ఇది 1570 కోట్ల డాలర్లు (రూ.1,382 లక్షల కోట్లు) జోడిస్తుందని ఫిక్కీ-బీసీజీ రూపొందించిన ఒక శ్వేతపత్రంలో అంచనా వేశాయి. అయితే ఏఐని అనుసరించే విషయంలో మాత్రం భారీ వ్యత్యాసాలున్నట్టు ఆ పత్రంలో తెలిపాయి. ప్రపంచ సమ్మిళిత వృద్ధికి ఏఐని ఒక సాధనంగా చేసుకోవాలని పిలుపు ఇచ్చాయి. ఏఐని అందరికీ అందుబాటులోకి తేవడానికి పరిశోధన, పెట్టుబడులు, నైపుణ్యాల కల్పన, నైతిక (రైజ్) నియమావళి అనుసరించాలని సూచించాయి. అందులోని ప్రధానాంశాలు...

● ఈ రంగంలో పరిశోధనలు, ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించాలి.


● ఏఐని అందరికీ ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలకు అందుబాటులోకి తేవడం లక్ష్యంగా పెట్టుబడులు, మౌలిక వసతులు విస్తరించాలి.

● ఏఐ ప్రతిభలో వ్యత్యాసాలు తొలగించేందుకు సిబ్బందిలో నైపుణ్యాలకు మెరుగులు దిద్దడంతో పాటు ఏఐ పరిజ్ఞానాన్ని అందరూ భారీ ఎత్తున పంచుకునే వాతావరణం సృష్టించాలి.

● ఏఐ వ్యవస్థలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా ఉండేలా చూసేందుకు శక్తివంతమైన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.

23 నుంచి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

అమెజాన్ ఇండియా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025 ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లు ఒక రోజు ముందే ఇందులో పాల్గొనవచ్చు. ఈ ఫెస్టివల్‌లో 17 లక్షల మందికి పైగా అమ్మకందారులు తమ ఉత్పత్తులను అమ్మకానికి పెడుతున్నారు. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అమ్మకందారులే 80,000 వరకు ఉంటారని అమెజాన్ ఇండియా డైరెక్టర్ (షాపింగ్ ఎక్స్‌పీరియన్స్) తోట కిషోర్ చెప్పారు. రెండు రాష్ట్రాల్లోని 700కుపైగా డెలివరీ కేంద్రాల ద్వారా ఈ సారి తమ కస్టమర్లకు సరుకులు అందించనున్నట్టు తెలిపారు. జీఎస్‌టీ రేట్ల సవరణతో ఈ ఏడాది 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, 2025' అమ్మకాలు భారీగా పుంజుకుంటాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫెస్టివల్ అమ్మకాల రద్దీకి అనుగుణంగా సరుకులను కొనుగోలుదారులకు అందించేందుకు లక్షన్నర మంది సీజనల్ ఉద్యోగులను అమెజాన్ ఇండియా నియమించింది. తెలంగాణ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో కొనుగోలు దారులు ఎక్కువగా మిడ్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్లు, టీవీల వంటి కన్జుమర్ ఎలక్ట్రానిక్ పరికరాలపై ఆసక్తి చూపిస్తున్నట్టు అమెజాన్ ఇండియా డైరెక్టర్ (కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్) జెబా ఖాన్ చెప్పారు.

ఈ ఏడాది వృద్ధి 6.9 శాతం

అంచనాలను పెంచిన ఫిచ్.. దేశీయ డిమాండ్ వృద్ధికి చోదకం



న్యూఢిల్లీ: అంతర్జాతీయ పరపతి రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ ఈ ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో బలమైన వృద్ధి నమోదవడంతో పాటు దేశీయంగా వినియోగం భారీగా పుంజుకోనుండటం ఇందుకు కారణంగా పేర్కొంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ట్రంప్ సుంకాల నేపథ్యంలో పలు క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, బహుళజాతి ఆర్థిక సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను తగ్గిస్తూ వచ్చాయి. ఇలాంటి ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలోనూ వృద్ధి అంచనాలను పెంచిన తొలి అంతర్జాతీయ ఏజెన్సీ ఫిచ్. పైగా అన్ని ఏజెన్సీల్లోకెల్లా అత్యధిక వృద్ధిని అంచనా వేసింది కూడా ఇదే. దేశీయంగా వినియోగం భారీగా పెరగడంతో పాటు ట్రంప్ సుంకాల ప్రభావం నుంచి బయటపడేందుకు జీఎస్‌టీ రేట్ల తగ్గింపు దోహదపడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నెలకుగాను ఫిచ్ విడుదల చేసిన గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలోని మరిన్ని విషయాలు..

● ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి 6.7 శాతం వృద్ధిని అంచనా వేయగా.. 7.8 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 6.5 శాతం నుంచి 6.9 శాతానికి పెంచుతున్నట్టు తెలిపింది.

● గడిచిన కొన్ని నెలల్లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్య అనిశ్చితి పెరిగింది. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ఆగస్టు 27 నుంచి 50 శాతానికి పెంచారు. భవిష్యత్‌లో ఈ సుంకం మళ్లీ దిగిరావచ్చని భావిస్తున్నాం. కానీ, అమెరికాతో వాణిజ్య సంబంధాలపై నెలకొన్న అనిశ్చితి వ్యాపార సెంటిమెంట్, పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపనుంది.

● ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్‌టీ రేట్ల తగ్గింపు ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వినియోగం పెరిగేందుకు దోహదపడనుంది. దేశీయ డిమాండే వృద్ధికి ప్రధాన చోదకం. బలమైన గృహ ఆదాయం వినియోగానికి, సులభమైన ఆర్థిక పరిస్థితులు పెట్టుబడులకు ఊతమివ్వనున్నాయి.

● ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో మాత్రం వృద్ధి కాస్త నెమ్మదించవచ్చు. 2026-27లో వృద్ధిరేటు 6.3 శాతంగా, 2027-28 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతంగా నమోదు కావచ్చని అంచనా.

● ఈ సారి మెరుగైన వర్షపాతం నమోదవడంతో పాటు అధిక స్థాయిలో ఆహార నిల్వలున్న నేపథ్యంలో ధరల సూచీ అదుపులోనే ఉండనుంది. ఈ ఏడాది చివరినాటికి వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 3.2 శాతంగా, 2026 చివరినాటికి 4.1 శాతంగా నమోదు కావచ్చని అంచనా.

● ఈ ఏడాది చివర్లో ఆర్‌బీఐ రెపోరేటును మరో 0.25 శాతం తగ్గించవచ్చు. వచ్చే ఏడాదిలో మాత్రం రెపో యథాతథంగా కొనసాగవచ్చు. ఆర్‌బీఐ 2027లో రెపోరేటును మళ్లీ పెంచేందుకు అవకాశాలున్నాయి.

రాజమండ్రిలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

100 పడకల సామర్థ్యంతో ఏర్పాటు

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్‌లో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా రాజమండ్రిలో 100 బెడ్ల సామర్థ్యంతో కూడిన ఆస్పత్రిని బుధవారం ప్రారంభించింది. ఏపీలో రెయిన్‌బోకు ఇది మూడో హాస్పిటల్. విజయవాడ, విశాఖపట్నంలో ఇప్పటికే ఆస్పత్రులను నిర్వహిస్తోంది. అంతేకాదు, ఈ ఆర్థిక సంవత్సరంలో వరంగల్, గువాహటి తర్వాత రెయిన్‌బో ప్రారంభించిన మూడో హాస్పిటల్ కూడా ఇదే. ఈ విస్తరణతో కలిపి రెయిన్‌బో మొత్తం 9 నగరాల్లో 2,300 పడకల సామర్థ్యంతో కూడిన 22 హాస్పిటళ్లు, 5 క్లినిక్‌లను నిర్వహిస్తోంది.

ఎస్ట్రీ ఇండియాతో ధ్రువ స్పేస్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సొల్యూషన్స్ సంస్థ ఎస్ట్రీ ఇండియాతో హైదరాబాద్ స్టార్టప్ ధ్రువ స్పేస్ అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ధ్రువ స్పేస్ తన ఆస్ట్రావ్యూ శాటిలైట్ ఇమేజరీ సర్వీస్‌ను ఎస్ట్రీ ఇండియాకు చెందిన ఆర్క్‌జీఐఎస్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించనుంది. తద్వారా 200కు పైగా ఉపగ్రహాల నుంచి భూమి పరిశీలనకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు మరింత సులభంగా పొందేందుకు వీలుపడనుంది.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న జిల్లా జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి

లీగల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను రాజీ చేసుకు ని.. సత్వర న్యాయం పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ నెల 13న జాతీయస్థాయి లోక్ అదా లత్ నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ హోదాలో మీ డియాతో మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరగనున్న లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను.. పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదా రులందరూ సమయాన్ని వృధా చేసుకోకుండా త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

వాస్తవాలు దాచి ప్రజల్ని తప్పుదోవ పట్టించే కుట్రలు

● వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ధ్వజం

వినుకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఐదేళ్ల పాలనలోని పాపాలను దాచిపెట్టి ప్రజల్ని జగన్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతూ ఏదో జరిగిపోతోందని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరా వతిని పరుగులు పెట్టిస్తూ, సామాజిక పింఛన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే ముందు జగన్ తన ఐదేళ్ల నిర్వాకాలను అద్దంలో చూసుకోవాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రైతుల తలసరి అప్పుల్లో ఏపీ మొదటిస్థానంలో నిలిచిందని, ఒక్కో రైతు నెత్తిన రూ.2.43లక్షల చొప్పున అప్పులు ఉన్నట్లు గణాంకాలు రుజువు చేశాయన్నారు. ఆ ఐదేళ్లు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఎందుకు నిలిచిందో జగన్ చెప్పాలన్నారు. ఆర్బీకేల గురించి గొప్పగా చెప్పిన జగన్ పాలనలో ధాన్యం కొనుగోళ్లకు కనీసం గోనె సంచులు ఇవ్వని దుస్థితి చూశామన్నారు. 2019లో ఎన్నికలకు ముందు రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి మాట తప్పారని, ఇప్పుడొచ్చి ధరల స్థిరీకరణకు రూ.7వేల కోట్లు ఖర్చు చేసినట్లు నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అలాగే 17 మెడికల్ కళాశాలలను మొదలు పెట్టామని చెప్పుకుంటున్న జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలేదో వివరించి ఉంటే బాగుండేదన్నారు. చివరకు పులివెందుల మెడికల్ కళాశాలకే ఎన్ఎంసీ గుర్తింపు రాలేదంటే వాటి విషయంలో జగన్ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు న్నారు. నాడు ఆగిపోయిన వైద్య కళాశాలలను ఎలాగైనా పూర్తిచే యాలని కూటమి ప్రభుత్వం సంకల్పిస్తే దానిపైనా బురద జల్లడం జగన్‌కే చెల్లిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వైద్య రంగానికి 4 శాతం బడ్జెట్ కేటాయిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ఒక శాతానికి తగ్గించిందన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో జగన్‌కు సమాధానం చెబుతారన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

గ్రామీణ ఆర్థిక వికాసంతోనే.. సుసంపన్న భారత్

● భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు ● దివంగత శాస్త్రవేత్త నాయుడమ్మ పురస్కారం ప్రదానం

తెనాలి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక రంగంలోనూ శాస్త్ర, సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చామని, డిజిటల్ విధానం మన దేశ ఆర్థిక స్థితినే మార్చివేసిందని.. అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సేవల విభాగం కార్యదర్శి నాగరాజు మద్దిరాల పేర్కొన్నారు. గ్రామీణ భారతావనిని ప్రపంచ దేశాలకు దగ్గర చేయడం ద్వారానే ఇదంతా సాధ్యమైందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో సుసంపన్న భారత్ లక్ష్యంగా మరిన్ని సంస్కరణలు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ ఖ్యాతి పొందిన శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ పురస్కార ప్రదాన కార్యక్రమం తెనాలిలో యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ చైర్మన్ రఘునాథబాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని కేంద్ర ఆర్థిక రంగ నిపుణుడు, ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి మద్దిరాల నాగరాజు, అలివేలు మంగతాయారు దంపతులకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రదానోత్సవ సభలో తొలుత నాయుడమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయుడమ్మ డాక్యుమెంటరీ వీడియోను ప్రదర్శించారు. నాయుడమ్మ పురస్కారాన్ని ఇప్పటి వరకు ఎందరో ప్రపంచ మేధావులు, గొప్పవారు అందుకున్నారని.. వారి సరసన తాను నిలవడం గర్వంగా ఉందని అవార్డు గ్రహీత నాగరాజు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలు ఆర్థిక వ్యవస్థకు ప్రాణాధారమని, అవి అభివృద్ధి చెందితే దేశం ఆర్థికంగా ప్రగతి సాధించినట్లేనన్నది ప్రభుత్వ ఆలోచనని ఆయన పేర్కొన్నారు. యూపీఐ భారతీయ ఆర్థిక లావాదేవీల విధానాన్నే పూర్తిగా మార్చివేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలను ఎంఎస్ఎంఈలకు అనుసంధానం చేయడం వంటివి వికసిత భారత్- 2047కు ముఖ్య పునాదిగా మారాయన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. ప్రజల కోసం పని చేసే శాస్త్రవేత్తలను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. అటువంటివారిలో యలవర్తి నాయుడమ్మ ఒకరన్నారు. శాస్త్రవేత్తలు సెమినార్‌లకే పరిమితం కాకుండా జనంలోకి వెళితే, వారి అవసరాలు తెలుస్తాయని అభిప్రాయపడ్డారు. తద్వారా వారికి మేలు చేసే విప్లవాత్మక విధానాలను తీసుకురాగలుగుతారని పేర్కొన్నారు. పురస్కార ప్రదాన సభలో సీఎస్ఐఆర్ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణ వి.కాంత్, ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మె ల్యే గోగినేని ఉమ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న జీడీసీఎంఎస్ చైర్మన్ హరిబాబు, యార్డు చైర్మన్ నీలాల కృష్ణారావు

తాడికొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి రైతుకు యూరియా అందుబాటులో ఉందని గుంటూరు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్రాణం హరిబాబు చెప్పారు. బుధవారం తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో జీడీసీఎంఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా చాలినంత ఉందని చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. సొసైటీలు, రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. తాడికొండ శాఖలో డీఏపీ 20 టన్నులు, యూరియా 20 టన్నులు నిల్వలు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులను పరామర్శల పేరుతో పంటలను వైసీపీ క్యాడెర్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హరిబాబు తెలిపారు. అనంతరం మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు తోట కూర శ్రీనివాసరావు మాట్లాడుతూ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా 603 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని చెప్పారు. యూరియాను అధికంగా వినియోగించటం వల్ల చీడపీడల సమస్య ఎక్కువవుతుందని తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ నీలాల కృష్ణారావు, తాడికొండ సొసైటీ చైర్మన్ గోగినేని శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌నాయక్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలపాటి బాలయ్య పాల్గొన్నారు.

పరిశీలన ప్రహసనం

(5వ పేజీ తరువాయి)

ఈడబ్ల్యూఎస్‌కి ఎలా అర్హత పొందుతారనే సమస్య వ చ్చింది. దీంతో ఐటీ, రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమాచా రంతో అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లతో మెగా డీఎస్సీకి దరఖాస్తు చేసిన వారు దాదాపు 100 మందికి పైగా ఉన్నారు. వీరు ఈడబ్ల్యూఎస్‌కు అర్హులా కాదా అనే తేల్చే పని అధికారులకు కత్తి మీదసాములా మారింది.

నాలుగైదు దఫాలుగా..

దివ్యాంగుల విషయానికి వస్తే కొన్ని సమస్యలు కొలి క్కిరాలేదు. ప్రధానంగా వినికిడి సమస్యతో సర్టిఫికెట్లు పొందిన వారు వాటిని నిర్ధారించుకోలేక పోతున్నారు. దీంతో వారిని సర్టిఫికెట్ల పరిశీలనకు మళ్లీ పిలవాల్సి వ స్తుందని అధికారులు చెబుతున్నారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల పరిశీలన ఇప్పటికే నాలుగైదు దఫాలుగా నిర్వహిం చారు. అయినా ఇంకా మరో పది మంది సర్టిఫికెట్లను నిర్ధారించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఆ యా సమస్యలు పరిష్కరించు కుంటూ నిర్దేశించిన ని బంధనల ప్రకారం సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నారు.

సున్నా వడ్డీ కలేనా?

(5వ పేజీ తరువాయి)

ఇస్తానని చెప్పింది. కానీ, పథకాన్ని 15 నెలలు ఆలస్యంగా ప్రారంభించి కాల హరణం చేసింది. రెండో విడత ఒక నెల ఆలస్యంగా 2021 అక్టోబరు 7న, మూడో విడత రుణ మాఫీ ని ఆరు నెలల ఆలస్యంగా 2023 మార్చి 25న ప్రారంభించారు. 2024 ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే వరకూ నాలు గో విడత ఆసరాని ఆపేసి మూడు జిల్లాల్లోని డ్వాక్రా మహి ళలకు రూ.699 కోట్లు ఎగవేసింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్ డీఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలోని డ్వాక్రా సంఘాల్లో విభజిత గుంటూరు జిల్లాలో 29,322 డ్వాక్రా సంఘాలకు చెందిన 2.86 లక్షల మందికి రూ.246 కోట్లు, పల్నాడు జిల్లాలో 25,168 గ్రూపుల్లో 2,47,833 మందికి ఆసరా కింద రూ. రూ.190 కోట్లు, బాపట్ల జిల్లాలో 30,604 గ్రూపులకు గాను.. మూడు లక్షల మందికి రూ. 263 కోట్లు ఆసరా పథకం కింద నాలుగో విడత రుణ మాఫీ జరగాల్సి ఉంది. దాన్ని గత ప్రభుత్వం ఎగవేయడం తో ఆ భారాన్ని మహిళలే మోయాల్సి వస్తోంది. దీనికి తోడు గడిచిన 15 నెలల వడ్డీ కూడా వారిపై పడడంతో స్వయం స హాయక సంఘాల మహిళల కు అనాసక్తికి గురవుతున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్‌కు పనికోసం వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు విద్యుదాఘా తానికి గురై మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం జరిగింది. వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామానికి చెందిన ముప్పవరపు సురేశ్ (27) విద్యుత్ పనులు చేస్తుం టాడు. బుధవారం జమ్మలమడక గ్రామ సమీపంలో విద్యుత్ లైన్ లాగే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. మాచర్ల రూరల్ ఎస్సై సంధ్యారాణి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం సురేశ్ మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మధ్యాహ్న భోజన బియ్యంపై అప్రమత్తంగా ఉండాలి

● లెక్కల్లో తేడాలొస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ● హెచ్‌ఎంలకు డైరెక్టర్ హెచ్చరిక

సత్తెనపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిలువ లెక్కల్లో తేడాలొస్తే కఠిన చర్యలు తప్పవని మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులను హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యం విషయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం కిలో రూ.48 విలువైన మంచి బియ్యాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని పరిగణనలోకి తీసుకొని హెచ్‌ఎంలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాలల్లో బియ్యం పాత స్టాక్ లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, మధ్యాహ్న భోజనం తింటున్న వారి సంఖ్య ఆధారంగా బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలో ఎంత మంది విద్యా ర్థులు భోజనం చేస్తున్నారన్న విషయాన్ని పరిగణ నలోకి తీసుకొని నెల చివరిలో బియ్యం ఇండెట్ పెట్టాలని, ఆ మేరకు బియ్యం నిల్వలకు సంబంధిం చిన స్టాక్ రిజిస్టర్‌ను నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో వచ్చే నెలకు ఎంత మేర బియ్యం అవసరమో ఈ నెల 12 లోగా ఇండెట్ పెట్టాలని హెచ్‌ఎంలకు డైరెక్టర్ ఆదేశించారు.

స్నేహితుల చేతిలో యువకుడి హత్య

మాచర్ల రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మాచర్లలోని శ్రీశైలం రోడ్డులో ఓ యువకుడు తన స్నేహితుల చేతిలో హత్యకు గురయ్యాడు. ఈ ఘటన బుధవారం జరిగింది. పట్టణంలోని 8వ వార్డుకు చెందిన తిరుమలకొండ చంద్రశేఖర్ (30) మంగళవారం తన స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. అనంతరం ఏదో విషయమై వారి మధ్య గొడవ మొదలైంది. ఇది కాస్తా ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. చంద్రశేఖర్ స్నేహితులు అతడిపై దాడిచేసి బండరాళ్లతో తలపై మోద డంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం అతడి స్నేహితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చంద్రశేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చంద్రశేఖర్ తల్లి వెంకాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసిన యువకులను పట్టణ సీఐ ప్రభాకరరావు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

పంచాయతీలకు రూ. 1.32 కోట్లు విడుదల: ఎంపీడీవో

వెల్దుర్తి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలంలోని 20 పంచాయతీలకు 15 ఆర్థికసంఘం నిధుల నుంచి రూ.1.31కోట్ల నిధులు విడుదలైనట్లు వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నిధులను గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీరు, కల్వర్టుల నిర్మాణం, సీసీరోడ్ల ఏర్పాటుకు వెచ్చించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

సత్తెనపల్లి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 28వ వార్డుకు చెందిన షేక్ ఖాజా(26) తన గృహంలో ఉరివేసుకొని బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు గుర్తించి మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. ఖాజాకు అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి చేయటంతో ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబసభ్యులు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇరుకుపాలెం డాక్టర్ ఏలూరులో ఆత్మహత్య

ముప్పాళ్ళ: ఇరుకుపాలెంకు చెందిన బత్తుల శివరామకృష్ణ (38) మృతిచెందాడు. శివరామకృష్ణ ఏలూరులోని ఆశ్రమ్ ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ విభాగంలో డాక్టర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం విధులకు శివరామకృష్ణ హాజరుకాకపోవటంతో ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది ఆయన గదికి వెళ్ళిచూడగా మృతి చెంది ఉన్నాడు. మత్తు అధిక మొత్తంలో తీసుకోవటం వల్లే మృతిచెందినట్లు ఏలూరు రూరల్ ఎస్ఐ నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. శివరామకృష్ణ మృతితో ఇరుకుపాలెంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అసభ్య ప్రవర్తనపై కేసు నమోదు

అమరావతి: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. అమరావతికి చెందిన బాలిక(14) ఉదయం పాలు తెచ్చేందుకు పాలబూత్ వద్దకు వెళ్లింది. బూత్ యజమాని ప్రవీణ్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై బాలిక ఏడ్చుకుంటూ వెళ్లి తల్లిదండ్రులకు చెప్పడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్‌వో అచ్చియ్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

గురజాల టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గురజాలలో కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ జగదీష్ కోరారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు.

పేరుకుపోయిన రూ.85.43 లక్షల పంచాయతీల విద్యుత్ బకాయిలు

నకరికల్లు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల వారీగా నకరికల్లు మండలంలో 17గ్రామ పంచాయతీల్లో రూ85,42,880 బకాయి ఉన్నట్లు నరసరావుపేట విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నుంచి నకరికల్లు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదుకు బుధవారం వినతి అందజేశారు. బకాయిలను ప్రభుత్వ నిధుల నుంచి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకరికల్లు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలంలోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ డీఈఈ బీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. నకరికల్లు, నరసింగపాడు, బాలాజీనగర్ తండా, గుండ్లపల్లి, చేజర్ల గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు తెలిపారు.

● రెంటచింతల: మండల స్పెషలాఫీసర్‌గా ఎం.నాగరాజును నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈయన జిల్లా కో ఆపరేటివ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నారు. బుధవారం ఆయన యూరి యా నిల్వలపై మండలంలోని ప్రతి రైతుసేవా కేంద్రాలను సందర్శించి అన్నదాతలతో మాట్లాడారు.

● జీఎస్టీ సంస్కరణలు చేపట్టి ప్రధాని మోడీ అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చారని బీజేపీ యువమోర్చా నేత ఇగుటూరి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు చారిత్రాత్మకమన్నారు.

● విజయపురిసౌత్: సాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం నాటికి 589.20 అడుగులుగా ఉంది. ఇది 309.65 టీఎంసీలకు సమానం. కుడి కాల్వ ద్వారా 9,700, ఎడమ కాల్వద్వారా 9,349, ప్రధాన జలవిద్యుత్‌కేంద్రం ద్వారా 33,414, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లోగా 55,163 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలంనుంచి ఇన్‌ఫ్లోగా 55,163 క్యూసెక్కులు సాగర్‌కుచేరుతోంది.

● రెంటచింతల: సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 2 యూనిట్ల ద్వారా మంగళవారం అర్ధరాత్రి వరకు 1.0139 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు ఎస్ఈ వేంకటరమణ తెలిపారు. పులిచింతలకు 29,796 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో 75.50 మీటర్ల మేర నీరుంది. సాగర్ నుంచి 33,414 క్యూసెక్కులు చేరుతోంది. ఈ ఏడాది విద్యుదుత్పత్తి లక్ష్యం 78 ఎంయూలు కాగా ఇప్పటి వరకు 31.438 ఎంయూలు తయారైందని తెలిపారు.

చోరీ కేసులో ఒకరి అరెస్టు

● 29.8 గ్రాముల బంగారం స్వాధీనం

రెంటచింతల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రెంటచింతల పరిధిలోని జరిగిన ఓ చోరీ కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపారు. బుధవారం స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ జెట్టిపాలెంకి చెందిన నిందితుడు తమ్మిశెట్టి సాయికుమార్, గనిపల్లి జనార్ధనరావు ఇంటిపక్కనే నివశిస్తున్నాడు. ఆగస్టు 2న అతను ఊరెళ్లడంతో సాయికుమార్ 29.8 గ్రాముల బంగారాన్ని చోరీచేశాడు. పోలీసుల దర్యాప్తులో సాయికుమార్ దొంగతనం చేసినట్లు గుర్తించారు. బంగారాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. బుధవారం గురజాల కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వైసీపీ అన్నదాత పోరుబాట హాస్యాస్పదం

గురజాల టౌన్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): అన్నదాత పోరుబాట కార్యక్రమం వైసీపీ తలపెట్టడం హాస్యాస్పదంగా ఉందని గురజాల జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నదాతలే వైసీపీపై పోరుబాట పెట్టి 151 సీట్లు నుంచి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. సీఆర్‌సీసీ చట్టాన్ని రద్దుచేసి కౌలు రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో కాలువల ఆధునీకరణ పనులు పూర్తిచేసి దిగువున ఉన్న రైతులకు నీరందేలా చేశామన్నారు.

వైసీపీ నేతలు చేయాల్సింది అన్నదాత దగా యాత్ర

కారంపూడి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలు చేయాల్సింది అన్నదాత పోరుయాత్ర కాదని అన్నదాత దగాయాత్ర అని టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రభుత్వం ప్రకటించినా, అధికారులు చెబుతున్నా కావాలని ప్రజల ను వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు ఉనికిని కాపాడుకోవడానికి అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు.

ఉనికి కోసమే వైసీపీ ఆందోళన

రాజుపాలెం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): యూరియా కొరత అంటూ వైసీపీ చేస్తున్న యాగీ పూర్తిగా రాజకీయ లబ్ధి, ఉనికి కోసమేనంటూ టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్య ధ్వజమెత్తారు. బుధవారం మండలంలోని రాజుపాలెంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎరువుల కొరత ఎక్కడా లేదని, వైసీపీ నాయకులు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ కొత్తగా ఎరువుల నిల్వలపై సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడుని నిందించటం దిగజారుడు తనమేనన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

మాచర్ల రూరల్, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ వర్ధంతిని మాచర్లలో బుధవారం నిర్వహించారు. పార్కు సెంటర్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్నెం పాండురంగరావు, అబ్దుల్ జలీల్, జాన్, పాషావలి, పాపిరెడ్డి, నాగబాబు, అంజిబాబు, శంకర్ పాల్గొన్నారు.

● సత్తెనపల్లి: అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. సమితి అధ్యక్షుడు గొల్లపల్లి వీరాంజనేయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, షారోన్‌కుమార్, సోమశేఖర్ పాల్గొన్నారు.

అవసరం మేరకే యూరియాను తీసుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రవిబాబు

పెదకూరపాడు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతులు అవసరం మేరకే యూరియాను తీసుకోవాలని సత్తెనపల్లి ఏడీఏ బి.రవిబాబు అన్నారు. మండలంలోని 75 తాళ్ళూరులో బుధవారం రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సహకార సంఘం చైర్‌పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ మాట్లాడుతూ 19.8 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి షేక్ మహబూబ్ సుభానీ, తహసీల్దార్ ధనలక్ష్మి, ఎంపీడీవో సోమయాజులు, ఏవో డీ కృష్ణయ్య, కె.సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడండి

పిడుగురాళ్ల: పల్నాడు ప్రాంతంలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా వ్యవసాయశాఖ అధికారులు చూడాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశించారు. గురజాల నియోజకవర్గంలోని వ్యవసాయశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచాలని, ఎక్కడా బ్లాక్ మార్కెట్, అధిక ధరలకు విక్రయించకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు అవసరం మేరకే ఎరువులు కొనాలని సూచించారు.

● సత్తెనపల్లి రూరల్: అవసరం మేరకే రైతులు ఎరువులను వాడాలని ఏడీఏ బీ రవిబాబు అన్నారు. మండలంలోని ధూళ్ళిపాళ్ళలో బుధవారం రైతులతో ఎరువుల వాడకంపై ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం ధూళ్ళిపాళ్ళలోని ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘ ఎరువుల గోదాంను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఏవో సుబ్బారెడ్డి ఉన్నారు.

● బెల్లంకొండ: మండల గ్రామాల్లో సమగ్ర పోషణ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏవో అరుణకుమారి తెలిపారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

● కారంపూడి: మండలంలోని మిరియాలలో బుధవారం యూరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లునాయక్ నానో యూరియా ప్రయోజనాలు, యూరియా సరఫరా ప్రణాళికలను రైతులకు వివరించారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీచేశారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, పాల్గొన్నారు.

● క్రోసూరు: రైతులు తమ పంటలకు యూరియాను మోతాదుకు మించి వాడితే తెగుళ్ళు అధికమై నష్టపోయే అవకాశం ఉంటుందని ఏవో వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పీసపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పత్తిపంటలో సస్యరక్షణచర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆర్ఎస్‌కేలో రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఈక్రాపు నమోదుకు నెలాఖరు వరకు గడువు ఉందన్నారు.

ధ్యానబుద్ధ ప్రాజెక్టు మరమ్మతులకు

రూ1.85కోట్లు మంజూరు

అమరావతి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) పటిష్టత ప్రశ్నార్థకం అని ధ్యానబుద్ధ ప్రాజెక్టు శిథిలావస్థపై జూలై 2వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పందించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మరమ్మతుల నిమిత్తం రూ1,85కోట్లు పర్యాటక శాఖ ద్వారా మంజూరు చేయించారు. రాజధాని అమరావతికి ఐకాన్‌గా నిలిచిన ధ్యానబుద్ధ ప్రాజెక్టు లీకులతో నీళ్ల కారడం, పగుళ్లు వచ్చాయి. ప్రాజెక్టు మరమ్మతులకు అంచనాలు వేయించి నిధులను మంజూరుచేయించారు.

పురపాలక సంఘ న్యాయవాదిగా శ్రీనివాస్‌రెడ్డి



నియామకపత్రం అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి

మాచర్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మాచర్ల పురపాలక సంఘం న్యాయవాదిగా (స్టాండింగ్ కౌన్సిల్) మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం పురపాలకసంఘ కార్యాలయంలో కమిషనర్ వేణుబాబు నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేత మద్దిగపు చిన వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడితేనే గుర్తింపు

బెల్లంకొండ, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): టీడీపీ కోసం కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం బెల్లంకొండ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుల జగన్‌కు కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా, పార్టీ సీనియర్ నాయకుడు ఓర్సు ఆనంద్‌కు సహకార సంఘం సొసైటీ చైర్మన్‌గా నియమించినట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదీన వీరి ప్రమాణ స్వీకారం జరగనుందన్నారు.

మండల కమిటీ నియామకం

దాచేపల్లి, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండల, పట్టణ అధ్యక్షుల నియామకం బుధవారం పూర్తయింది. దాచేపల్లి మండల కన్వీనర్‌గా బొమ్మిరెడ్డి నారాయణ, పట్టణ కన్వీనర్‌గా అహ్మద్‌లను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రకటించారు. వీరి నియామకంపై పలువురు పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

బాధ్యతగా పనిచేయండి.. లేకుంటే తప్పుకోండి

● జిల్లా ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి



పిడుగురాళ్ల అంగన్‌వాడీ సెంటర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి

పిడుగురాళ్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలని లేదంటే తప్పుకోవాలని పల్నాడు జిల్లా ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను హెచ్చరించారు. బుధవారం పిడుగురాళ్ల పరిధిలోని లెనిన్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్లను ఉమాదేవి పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు ఇవ్వాల్సిన కోడిగుడ్లు, పౌష్టికాహారం పట్టిక ప్రకారం కాకుండా ఒకేసారి ఇచ్చి పంపిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం చేయడానికి కుదరదన్నారు. అనంతరం రికార్డులు, నిల్వలు, స్టాక్‌రిజిస్టర్లను పరిశీలించారు. సెంటర్ నిర్వహణలో నిర్లక్ష్యంపై సూపర్‌వైజర్ నాగమణికి షోకాజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం బాలసదన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం సీడీపీవో కార్యాలయంలో సూపర్‌వైజర్లతో సమీక్షించారు. కార్యక్రమంలో సీడీపీవో రాజేశ్వరి పాల్గొన్నారు.

బాబు ఉసురుతోనే అథమస్థాయికి వైసీపీ

● టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి



సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి

రెంటచింతల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబు అక్రమ అరెస్టు తోనే వైసీపీ భూస్థాపితం ప్రారంభమైందని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలో 11 సీట్లను వైసీపీకి ఓటర్లు కట్టబెట్టారని ఈ సారి అవి కూడా దక్కే అవకాశాలు అబ్బిరెడ్డి అన్నారు. 16 నెలలు జైలులో గడిపిన మాజీ సీఎం జగన్, చంద్రబాబును 53 రోజుల పాటు జైల్లో పెట్టించి పైశాచిక ఆనందం పొందారని దుయ్యబట్టారు. యూరియా కొరత లేకపోయినా వైసీపీ నాయకులు రోడ్డెక్కడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అందులో భాగంగానే రెంటచింతల టౌన్‌లో రహదారి విస్తరణకు రూ.16 కోట్లు, జల జీవన్ మిషన్‌కు రూ.60కోట్లు, గిరిజన సంక్షేమ గురుకులానికి రూ.4.10 కోట్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్ రెడ్డి, బి.రామకృష్ణ, ఎం.రాజారెడ్డి, రాయపరెడ్డి, ప్రభురాజు యాదవ్, ఎన్.శ్రీనివాసరావు, శౌరెడ్డి, ఎం.హనిమిరెడ్డి, డీసీ చైర్మన్ పి.నరశింహారావు, టి.జోజిరెడ్డి, ఎల్.పున్నారావు, సొసైటీ చైర్మన్లు ఎ.నాగలక్ష్మి బ్రహ్మారెడ్డి, జి.మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ నాగమ్మనర్సిరెడ్డి, పోట్ల సైదారావు, ఎన్.నరశింహారావు, కె.నాగయ్య చౌదరి, సి.కృష్ణారెడ్డి, ఎం.శివ, ఎన్.మల్లయ్య తదితరులున్నారు.

సీహెచ్‌సీలో మెరుగైన వైద్యసేవలందించాలి

● తహసీల్దార్, ఎంపీడీవో సూచన



సీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి తెలుసుకుంటున్న అధికారులు

అమరావతి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) విషజ్వరాలు, డెంగీతో వైద్యశాలకు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని తహసీల్దార్ డానియేలు, ఎంపీడీవో పార్వతి స్థానిక సామాజిక వైద్యఆరోగ్య కేంద్రం లో వైద్యులకు సూచించారు. బుధవారం ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స పొందుతున్న రోగులను వైద్యశాలలో అందుతున్న సేవల పై అడిగి తెలుసుకున్నారు. వైద్యుల హాజరుపట్టీ, ఓపీని పరిశీలించారు. పారిశుధ్యం, పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇద్దరు చిన్నారులు డెంగీబారిన పడటంతో వారికి ప్రత్యేక చికిత్స చేయాలన్నారు. ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. డాక్టర్ రమ్య, వైద్యశాల అభివృద్ధి కమిటీ మెంబరు బి.సౌజన్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకే రుణాలు..

● పరస తాళ్ళూరు సహకార సంఘం చైర్మన్ వినూత్న కార్యక్రమం



రైతుల ఇంటి వద్దకు వెళ్ళి సొసైటీ రుణాలను అందిస్తున్న చైర్‌పర్సన్ రత్నకుమార్

పెదకూరపాడు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 75తాళ్ళూరులో ఉన్న జడ్-16 పరసతాళ్ళూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు.. రుణాల కోసం సొసైటీ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, రైతుల ఇళ్ల వద్దకే వచ్చి రుణాలు ఇస్తానని చెప్పిన మాటకు ఆయన కట్టుబడ్డారు. మండలంలోని హుస్సేన్ నగరం, ఖాశిపాడు, 75 తాళ్ళూరు, కన్నెగండ్ల గ్రామాలకు చెందిన రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి.. స్వయంగా రుణ నగదు చెక్కులను అందించారు. కార్యక్రమంలోసహకార సంఘం కార్యదర్శి మానుకొండ శివకుమారి, టీడీపీ నాయకులు అర్తిమళ్ళ ప్రభు, శ్రీను, రవి పాల్గొన్నారు.

15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

క్రోసూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 15వ తేదీ నుంచి వినియోగదారులందరికీ స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వి.వెంకటనాగరాజు బుధవారం తెలిపారు. మొత్తం 19,049 స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీకి సిద్ధం చేశామన్నారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాల ద్వారా తమ సిబ్బంది కార్డులు అందించనున్నట్లు తెలిపారు.

టీడీపీ మండల కన్వీనర్‌గా బడిగుంచల

● యూత్ అధ్యక్షుడిగా హసాన్‌వలి



వెంకటేశ్వర్లు హసాన్‌వలి రవీంద్ర

మాచవరం, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): మాచవరం మండల పార్టీ కన్వీనర్ గా బడిగుంచల వెంకటేశ్వర్లు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆ ధ్వర్యంలో జరిగిన సమావేశంలో వెంకటేశ్వర్లు మండల పార్టీ కన్వీనర్‌గా, షేక్ హసాన్‌వలిలను మండల యూత్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎంపికచేశారు.మద్దిరాల రవీంద్ర మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. వీరు ముగ్గురు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ మండల, పట్టణ కమిటీల నియామకం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని హాయ్‌ల్యాండ్‌లో బుధవారం జరిగిన సమావేశంలో గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల, పట్టణ కమిటీలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రకటించారు. పిడుగురాళ్ల మండల పార్టీ కన్వీనర్‌గా గండికోట వెంకటేశ్వర్లు, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా పిల్లి చెన్నారావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలిగా ఈదర అనురాధ, గురజాల నియోజకవర్గ వాణిజ్యవిభాగం అధ్యక్షుడిగా చేగు రమేష్, తెలుగు రైతు అధ్యక్షుడిగా వున్నం శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లంజేపల్లి కొండలు, రూరల్ తెలుగు యువత అధ్యక్షుడిగా షేక్ ఖాశింలను నియమించినట్లు ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. ఎమ్మెల్యే యరపతినేనికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వెంకటేశ్వర్లు చెన్నారావు అనురాధ రమేష్ శ్రీను షేక్ ఖాశిం కొండలు

సీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో



వైద్యసిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ బి.రవి

అమరావతి, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి) స్థానిక సీహెచ్‌సీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి బుధవారం సందర్శించారు. వైద్యశాలలో అందుతున్న సేవలపై రోగుల ను అడిగి తెలుసుకున్నారు. విషజ్వరాలతో వైద్యశాలకు వచ్చే రోగుల వివరాలను వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సచివాలయం పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిసరాల పరిశుభ్రతపై మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివ రత్నకుమార్, డాక్టర్ మౌనిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా ఖర్చు తక్కువ ఆదా యం ఎక్కువగా వుంటుందని ప్ర కృతి వ్యవసాయం జిల్లా ఎన్ఎఫ్ఏ అప్పలరాజు తెలిపారు. బుధవా రం గుత్తికొండలో ఉప్పుతోళ్ల రేణుక వ్యవసాయ పొలంలో ప్రకృతి వ్యవసాయం మోడల్ విధానంపై అవగాహన కల్పించారు. తీగ జాతి, దుంప జాతి, ఆకుకూరలు పండేందుకు అనుకూలంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రాజశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మోడల్ మేకర్ హసీనా, యూనిట్ ఇన్‌చార్జ్‌లు రేణుక, రామసుబ్బారెడ్డి, ఐసీఆర్‌పీలు వెంకటరమణ, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ

రాజుపాలెం: రాజుపాలెంలోని పీహెచ్‌సీలో 20మంది క్షయ బాధితులకు డాక్టర్ రవితేజానాయక్ పోషకాహార కిట్స్‌ను బుధవారం అందజేశారు. డాక్టర్ రవితేజానాయక్ మాట్లాడుతూ ఈ పౌష్టికాహారం తీసుకోవటం వలన వ్యాధి నిరోధకత పెరిగి వ్యాధి త్వరగా తగ్గుతుందన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగించుకోవాలి : జేడీ



డ్రోన్ సర్వీసు సెంటరును ప్రారంభిస్తున్న జేడీ జగ్గారావు

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు పెరుగు తున్న నాగరికతకు అనుకూలంగా వ్యవసాయంలో వినియోగించుకునే యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.జగ్గారావు తెలిపారు. నరసరావుపేటలో ఇలా అగ్రీ సర్వీస్ వారి దక్ష ఆథరైజ్డ్ డ్రోన్ సర్వీస్, స్పేర్ పార్ట్స్ కేంద్రాన్ని జగ్గారావు ప్రారంభించారు. జేడీ జగ్గారావు మాట్లాడుతూ ఇప్పుడు డ్రోన్ కలిగిన రైతులు, వర్ధమాన డ్రోన్ ఆపరేటర్స్ డ్రోన్ రిపేర్, స్పేర్స్ కోసం సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసి సమయం, ధనం వృథా చేసుకోకుండా నరసరావుపేటలోనే నాణ్యమైన డ్రోన్ రిపేర్, స్పేర్స్ పొందగలరు అని తెలిపారు. అగ్రీ సర్వీసెస్ ప్రాజెక్ట్ మేనేజర్ శివనాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రకాల డ్రోన్ మరమ్మతులు కేవలం 12 నుంచి 24 గంటల్లోపు చేస్తారని తెలిపారు. డ్రోన్ సంబంధిత అవసరాలకు డ్రోన్ ఆపరేటర్స్ 70936 84440, 70938 14440 ఫోన్ నెంబర్‌లను సంప్రదించడం ద్వారా సత్వరమే డ్రోన్ సమస్యలకు పరిష్కారం పొందగలరని తెలిపారు. కార్యక్రమంలో గోపాలకృష్ణన్, దక్ష డ్రోన్ సేవాధిపతి, బీఎల్ రాజు, రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్, ఇలా అగ్రీ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో 'మెగా మై బడ్డీ గ్రీన్ డ్రైవ్-2025'

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో నరసరావుపవేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెట్ల పెంపకంపై 'మెగా మై బడ్డీ గ్రీన్ డ్రైవ్-2025' నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు షేక్ కరీమ్ మొహీద్దీన్ బుధవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్వీ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యమవుతుందన్నారు. వెసులుబాటు ఉన్నచోట మొక్కలను నాటి వాటిని మహా వృక్షాలుగా మలిచేలా బాధ్యతను తీసుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా ఫారెస్ట్ ఉన్నతాధికారి కే అశోక్‌కుమార్ మాట్లాడుతూ మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడడం అనేది మనం భవిష్యత్తు తరాలకు ఇచ్చే ఆస్తి అని అన్నారు. కళాశాలలో మొక్కలు నాటి, 1600 మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, ప్రిన్సిపాల్ జీ.నాగమల్లేశ్వరరావు, ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా, ఎన్ఎస్ఎస్ అధికారి హెచ్ గంగాధర్, రెడ్‌క్రాస్ కిరణ్, రోటరీ క్లబ్ సభ్యులు పీజీడీ అన్నేరత్నప్రభాకర్, తాళ్ళ రాజశేఖరరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ రాఘవయ్య, సింగరావు, ఎం.సుబ్బారావు, పున్నారావు, జె.రాధాకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మై బడ్డీ గ్రీన్ డ్రైవ్-2025ను ప్రారంభిస్తున్న డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్వీ రామ్‌ప్రసాద్, ఫారెస్ట్ ఆఫీసర్ కే.అశోక్‌కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు షేక్ కరీమ్ మొహీద్దీన్ తదితరులు

ఘనంగా లీలావతి జన్మదిన వేడుకలు

వినుకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా విఠంరాజుపల్లి గ్రామంలోని మూగ, చెవిటి, మానసిక దివ్యాంగుల పాఠశాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లీలావతి శివశక్తి ఫౌండేషన్ ద్వారా 25 సంవత్సరాలుగా అనేక సేవలు అందిస్తున్నారని, ఆమెకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి, పట్టణ ప్రముఖ న్యాయవాది ఎక్స్ ఏజీపీ బీసీ రాష్ట్ర నాయకుడు పోట్లూరి సైదారావు, జనసేన మహిళా నాయకురాలు ఉషా, సరోజినమ్మ, ఏటుకూరి కృష్ణవేణి, పిడతల రమ, శ్రీదేవి, భ్రమరాంబ, రాజేశ్వరి, కాకుమాను రామారావు, బదిక నరసింహారావు, శివకుమార్, మన్నయ్య, గుంజి కాలింగ్ రాజు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మహిళలు

ఈపూరు మండలంలో...

ఈపూరు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): శివశక్తి లీలా అంజన ఫౌండేషన్ చైర్మన్ లీలావతి జన్మదిన వేడుకలను ఈపూరు మండలం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సమక్షంలో బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, నర్రా కిషోర్, టి.బాలయ్య, సుబ్బారావు, ప్రసాదు, కన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సభకు తరలివెళ్లిన ఎమ్మెల్యే, టీడీపీ శ్రేణులు



సూపర్‌సిక్స్ - సూపర్‌హిట్ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ, పక్కన గోనుగుంట్ల తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభకు నరసరావుపేట నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవిందబాబు, టీడీపీ శ్రేణులు బుధవారం భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే అరవిం దబాబు సభలో పాల్గొని ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రశంసించారు. ఈ సభలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సత్యసాయి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

పుట్టపర్తిలో ఉన్న సత్యసాయిబాబా ఆలయాన్ని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు బుధవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయాన్ని దర్శించుకోవడం తనకు ఆధ్యాత్మిక శాంతిని కల్గించిందని ఎమ్మెల్యే అన్నారు, ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పెమ్మసాని నాగేశ్వరరావు



పెమ్మసాని నాగేశ్వరరావు

వినుకొండ, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): బొల్లాపల్లి మండలం వడ్డెంగుంట గ్రామానికి చెందిన పెమ్మసాని నాగేశ్వరరావును ఏపీ స్టేట్ ఇరిగేషన్ కార్పొరేషన్ డెరెక్టర్‌గా నియమితులయ్యారు. పెమ్మసాని నాగే శ్వరరావు గతంలో వడ్డెంగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పనిచే శారు. ఆ సమయంలో రెండుసార్లు బెస్టు గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్నారు. టీడీపీ గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా, మండల కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగా, గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధిగా, బొల్లాపల్లి మండల క్లష్టర్ ఇన్‌చార్జిగా, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధిగా, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సూచనల మేరకు ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు పెమ్మసాని నాగేశ్వరరావు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పశు వైద్యాధికారి సస్పెన్షన్ ఉప సంహరణ

నాదెండ్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గణపవరం గ్రామంలో గల గ్రామీణ పశువైద్యశాల వైద్యాధికారిగా పని చేస్తున్న సీహెచ్ సాంబశివారెడ్డి పై విధించిన సస్పెన్షన్‌ను ఆ శాఖ అధికారులు ఉప సంహరించారు. ఈ క్రమంలో ఆయన బుధవారం మళ్లీ విధుల్లో చేరారు. గడిచిన జూలై 19వ తేదీన పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి బీ రాజశేఖర్ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో వైద్యాధికారి సాంబశివారెడ్డితో పాటు సహాయకుడు పవన్‌లు అందుబాటులో లేరు. దీంతో వీరిద్దరిని సస్పెండ్ చేశారు. తరువాత సస్పెన్షన్‌పై పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు విచారణ జరిపారు. విచారణలో ప్రత్యేక పరిస్థితుల్లోనే బయటకు వెళ్లినట్టు తేలటంతో సస్పెన్షన్‌ను ఆ శాఖ ఎత్తి వేసింది.

అంతర పంటలతో రైతులకు లాభదాయకం

● రాష్ట్ర ఉద్యానశాఖ సంచాలకులు శ్రీనివాసులు

వినుకొండటౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పళ్ల తోటల్లో అంతర పంటలను సాగు చేయటం ద్వారా రైతులు అధిక ఫలసాయాన్ని పొందొ చ్చని ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. వినుకొండ మండ లంలోని నడిగడ్డ గ్రామంలో సాగుచేస్తున్న వివిధ రకాల ఉద్యాన పంటలను బుధవారం ఆయన సం దర్శించారు. డ్రాగన్ ఫ్రూట్ తోటలో అంతర పం టగా వేసిన మునగ చెట్లను పరిశీలించి, పంటల ఆదాయ వ్యయాల వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. డ్రిప్ పద్ధతిలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయవచ్చని, దీని ద్వారా కూలీ ఖర్చులను గణనీయంగా తగ్గించుకొని ఎక్కు వ దిగుబడి పొందొచ్చని రైతులకు శ్రీనివాసు లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరె క్టర్ పర్వతనేని శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధి కారి ఐ. వెంకట్రావు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధి కారి జి. ఆంజనేయులు, వినుకొండ, గురజాల ఉ ద్యాన అధికారులు షేక్ నబీ రసూల్, వై. మోహన్, రైతు గుండు శశిధర్ గుప్తా, గ్రామ ఉద్యాన సహా యకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల నాయకత్వ ప్రమాణ స్వీకారం విజయవంతం

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నరసరావుపేట బ్రాంచిలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమం బుధవారం నిర్వహించినట్లు చైర్మన్ నాగోతు ప్రకాష్‌రావు తెలిపారు. స్కూల్ చైర్మన్ నాగోతు ప్రకాష్‌రావు స్కూల్ జెండా ఎగురవేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ ఫూలేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నాగోతు సబితా తదితరులు విద్యార్థులను అభినందించారు.

బీజేపీ విజయోత్సవ సభ

వినుకొండటౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ఎన్నో సేవలు చేయాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు తెలిపారు. వినుకొండలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి సేవచేసే వారిని ఎన్నుకో వడం అభినందనీయంగా ఉందన్నారు. ఉప రాష్ట్రపతిగా రాధాకృష్ణ గెలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యాయిని జి.సుజాత, జిల్లా కార్యదర్శి జాన్ బాబు, వినుకొండ పట్టణ అధ్యక్షుడు సుధాకర్, సీనియర్ నాయకులు మూర్తెయ్య, బండి వెంకటేశ్వర్లు, పసుమర్తి శంకర్‌రావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు తదితరులు

పశువుల సంత ప్రారంభం

రొంపిచర్ల, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): రొంపిచర్ల మార్కెట్ యార్డులో పశువుల సంతను బుధవారం ప్రారంభించారు. మార్కెట్ యార్డు చైర్మన్ మొండితోక రాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్డు చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుల సహకారంతో ఈ సంతను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి మాట్లాడుతూ గతంలో ఈ సౌకర్యాన్ని మార్కెట్ యార్డులో ఎవరూ కల్పించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, వడ్లమూడి వెంకట కిషోర్, మొండితోక రామారావు, నరసరావుపేట మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి కాశయ్య, లింగా వెంకటేశ్వర్లు, పల్లెల వెంకట రత్నారెడ్డి, మాదినీడి అంజయ్య, జాష్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పశువుల సంత ప్రారంభోత్సవంలో పాల్గొన్న మార్కెట్ యార్డు చైర్మన్ మొండితోక రాణి, పక్కన కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

● ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు డిమాండ్

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, సాంకేతిక విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం కళాశాలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ సీపీఐ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, మధు, హేమంత్, అంజిరెడ్డి, రాజు, గోపి, శ్రీను పాల్గొన్నారు.

చంద్రబాబు, అచ్చెన్నలపై జగన్ వ్యాఖ్యలు హేయం: కొమ్మాలపాటి

గుంటూరు, సెప్టెంబరు 10(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడిపై జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు అత్యంత హేయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. జగనేమో చంద్రబాబు నాయుడు చనిపోవాలని అంటారని, కాసు మహేష్‌రెడ్డి గొడ్డళ్లతో వస్తామంటారు.. జగన్ కార్యకర్తలు లేమో.. రప్పా రప్పా నరుకుతామంటారు.. ఈ వ్యాఖ్యలు ఏమిటీ అంటూ ఆయన వైసీపీ తీరును ఖండించారు. ఇలాంటి చర్యలను భరించ లేకే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీని మట్టుబెట్టారని, స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీని భూస్థాపితం చేస్తారన్నారు. ప్రజల ప్రాణాలు తీసిన మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ధర్నాల పేరుతో జగన్ రైతుల మీద సవతి తల్లి ప్రేమ చూపుతున్నారన్నారు. మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి మిక్సింగ్ ప్లాంట్‌కి ప్రభుత్వ ఎరువులు అక్రమంగా తరలించి రైతులను ముంచిన జగన్.. ఎరువులు అంటూ అరవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నల్లధనం, నల్ల మార్కెట్, నల్ల సొమ్ము, అక్రమాలు, దోపిడీలు వేధింపులు ఇవన్నీ జగన్ పేటెంట్ హక్కులని..వాటిని ఇతరులకు ఆపాదించడం జగన్ దిన చర్య అని విమర్శించారు. జగన్ తన వ్యాఖ్యలపై చంద్రబాబుకి, అచ్చెన్నాయుడికి తక్షణమే క్షమాపణ చెప్పాలి.. లేదంటే భవిష్య త్‌లో పశ్చాతాప పడే రోజులొస్తాయని కొమ్మాల పాటి హెచ్చరించారు.

రుణాల చెల్లింపులో వ్యత్యాసాలపై ఫిర్యాదులు

నూజెండ్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా రుణాల చెల్లింపులో వ్యత్యాసాలుండ టం.. డ్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్త ఆరోపణల నేపథ్యంలో పరస్పరం బుధవారం ఐనవోలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మండలంలోని వీ అప్పాపురం ఎస్సీ కాలనీకి చెందిన నాలుగు గ్రూపుల డ్వాక్రా మహిళలు జీవనో పాధి కోసం హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాల్లో నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో డ్వాక్రా రుణాలు చెల్లించాలని గ్రామానికి చెందిన మాజీ యానిమేటర్ ఆశా కార్యకర్తకు ఫోన్ పే ద్వారా నగదు బదిలీ చేస్తుండే వారు. వారి బ్యాంకు రుణాలు, పొదుపు ఖాతాలకు నగదు జమ చేసిన సందర్భంలో ఇటీవల సదరు డ్వాక్రా మహిళలు బ్యాంకులకు వెళ్లి విచారించు కోగా ప్రతి నెల సక్రమంగా చెల్లిస్తున్నా రుణాలు మిగిలి ఉండటంతో అనుమానం వ్యక్తం చేస్తూ రూ.20 లక్షల మేర తేడాలు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి వద్ద మురుగునీటి విషయంలో జరిగిన వాగ్వాదాన్ని మనసులో పెట్టుకొని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సదరు ఆశా కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటన డ్వాక్రా మహిళల్లో చర్చనీయాంశంగా మారింది.

కొరత లేకుండా యూరియా అందిస్తున్నాం : అంజిరెడ్డి

నూజెండ్ల, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అవసరం మేరకు యూరియాను సరఫరా చేస్తున్నట్టు నూజెండ్ల సొసైటీ చైర్‌పర్సన్ బచ్చు అంజిరెడ్డి అన్నారు. బుధవారం నూజెండ్ల రైతు సేవాకేంద్రంలో యూరియా సరఫరా వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ రమేష్‌కుమార్, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, టీడీపీ నాయకులు లగడపాటి సూరిబాబు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

యడ్లపాడు, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సమగ్ర యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా పత్తిలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎం నగేష్ అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని చంఘీజ్‌ఖాన్ పేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, వారు అవలంబిస్తున్న సస్యరక్షణ పద్ధతులను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల భూసారం క్షీణిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్, వ్యవసాయ సహాయకురాలు జ్యోత్స్న, సర్పంచ్ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటకు చేరిన విద్యార్థి దీపక్ మృతదేహం



దీపక్ (ఫైల్)

చిలకలూరిపేట, సెప్టెంబరు10 (ఆంధ్రజ్యోతి): నోయిడాలోని బిట్స్ పిలాని హాస్టల్‌లో రూమ్ మేట్స్ మధ్య జరిగిన వివాదంలో తుపాకీ కాల్పులకు బలైన చిలకలూరిపేటకు చెందిన విద్యార్థి దివ్వెల దీపక్ (23) మృతదేహం బుధవారం చిలకలూరిపేటకు చేరింది. అతడి మృతదేహాన్ని స్థానిక గాంధీపేటలో ఉన్న అతడి స్వగృహానికి తీసుకువచ్చారు. ఢిల్లీ నుంచి విమానంలో గన్నవరం తీసుకువచ్చి అనంతరం చిలకలూరిపేటకు తరలించారు. దీపక్ అంత్యక్రియలు గురువారం జరగనున్నాయి.

క్వారీ కుంటలో పడి వ్యక్తి మృతి

చిలకలూరిపేట, సెప్టెంబరు10 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన కొమ్మనబోయిన అంకమ్మ బాబు (40) గ్రామానికి సమీపంలోని క్వారీ కుంటలో పడి మృతి చెందాడు. వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తు న్న సందర్భంలో క్వారీ కుంట వద్ద కాళ్లు కడుక్కుంటూ ప్రమాదవశాత్తు కుంటలో పడి ప్రాణాలు కోల్పోయాడని చిలకలూరిపేట రూరల్ పోలీసులు తెలిపారు. స్థానిక తహసీల్దార్ హుస్సేన్ కోరిన మీదట ఎన్డీఆర్ఎఫ్ బృందం వారు, గజ ఈతగాళ్లు వచ్చి బుధవారం క్వారీ కుంటలో నుంచి మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి, శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

ఆరుగురికి రూ.60వేల జరిమానా

చిలకలూరిపేట, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మద్యంతాగి ద్విచక్ర వాహనాలు నడిపిన ఆరుగురిని బుధవారం స్థానిక ఏజేసీజే కోర్టులో పట్టణ పోలీసులు హాజరు పరిచారు. జడ్జి వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.60 వేలు జరిమానా విధించారు. రెండోసారి దొరికితే జైలు శిక్ష వేస్తామని జడ్జి హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శావల్యాపురం, సెప్టెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సబ్‌స్టేషన్ ఏఈ టి.నటరాజ్ బుధవారం తెలిపారు.